# శాట్యాయనీయోపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

శాట్యాయనీయోపనిషత్తు శుక్లయజుర్వేదానికి సంబంధించినది. ఇది పూర్తిగా వైరాగ్యప్రకరణానికి సంబంధించినది. ఇందులో కోరికలు ఫలించడానికి కావలసిన ఉపాయాలేవీ ఉండవు. మరి దీనివలన ప్రయోజనమేమిటి? అంటే ఎటువంటి ప్రయోజనాన్నీ ఆశించకపోవడం అంటే ఏమిటి? అసలు అటువంటి వ్యక్తులు మన సంఘంలో ఉంటారా? ఉంటే వారినేమంటారు? వారిలో కూడ తరతమభేదాలేవైనా ఉన్నాయా? వారి లక్షణాలేమిటి? మొదలైన విషయాలను తెలియజేస్తుందీ ఉపనిషత్తు.

**మనస్సు దాని లక్షణం**

శాట్యాయనీయోపనిషత్తులో మనస్సుయొక్క తీరును గురించి వర్ణించబడింది. మనుషుల కష్టాలకు కానీ, సుఖాలకు కానీ, అనగా ఆవేదనలకు కానీ, ఆనందాలకు కానీ మనసే కారణం. సాధారణంగా మనుషులు సుఖం కోసం బంధాలను ఏర్పరుచుకుంటారు. పోను పోనూ ఆ బంధాలు సంకెళ్ళుగా మారి కష్టాలను తెచ్చిపెడుతాయి. అప్పుడు మనుషులు తేరుకుని తెలివిగా బంధాలనుండి విడివడి ఆనందాన్ని పొందవచ్చు. కానీ మనుషులు ఆవిధంగా చెయ్యరు. తుదివరకూ బంధాలతో పోరాడుతూనే ఉంటారు. ఆ క్రమంలో సాధన లేక చివరివరకూ విషయాసక్తులే రావడం చేత శాశ్వతమైన ఆనందాన్నిచ్చే మోక్షానికి చేరుకోలేక వీలూ లేక కోట్లసంఖ్యలో జన్మలు ఎత్తుతూ పశువూ, పక్షీ, చెట్టూ, పుట్టగా పుడుతూ చస్తూ పుడుతూ ఇలా క్రూరమైన చక్రంలో గతిలేక తిరుగుతూనే ఉంటారు. ఇంతటికీ కారణం మనస్సు. “మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః” అంటుందీ ఉపనిషత్తు. ఈర్ష్య, అసూయ, ఉద్వేగం, ఆక్రోశం, పగ మొదలైన మనోవికారములనుండి మనసును

నియంత్రించడం ద్వారా నిర్వికారమైన మానసికస్థితిని పొందడం ద్వారా తమకు సమాజానికి కూడా శ్రేయోమార్గాలను ఉపదేశించేశాక చేరే వర్గాలు కొన్నుంటాయి సంఘంలో. వాటిలో స్థాయిని బట్టి లక్షణాలను బట్టి వారిపేర్లు మారుతూ ఉంటాయి. విప్రుడు, మౌని, సన్యాసి, పరమహంస, హంస, పరివ్రాజకుడు, అవధూత, యతి మొదలైన పేర్లతో పిలువబడుతారు. సమాజం జ్ఞానబోధ చేసే గురువులుగా వారిని ఆశ్రయించి సంసారంలో తామనుభవించే కష్టాలనుండి వారి బోధనల ద్వారా ఉపశమనాన్ని పొందుతారు.

## సర్వసంగ పరిత్యాగులు – లక్షణాలు

శుక్లయజుర్వేదంలో అంతర్భాగమైన ఈ శాట్యాయనీయోపనిషత్తు విరాగులు మరియు సన్యాసుల లక్షణాలను చక్కగా తెలిపింది. **"విత్తమేవాహ సంసారస్త్రత్ప్రయత్నేన శోధయతే"** అంటుందీ ఉపనిషత్తు. విత్తం డబ్బే సంసారమంటే, కాబట్టి సంసారం అనే బంధాన్ని తెంచుకోవాలంటే ముందు డబ్బుగురించి వెతకడం, ఆలోచించడం మానెయ్యాలి. ఆ పని చెయ్యలేనివాడు వేదమును, వేదం ద్వారా తెలియబడే బ్రహ్మను తెలుసుకోలేడు. బ్రహ్మను తెలుసుకోలేని వాడు బ్రహ్మస్థానాన్ని పొందజాలడు. అటువంటి వాడు విప్రుడు కానీ, సన్యాసి కానీ కాలేడు. దీనికి భిన్నంగా ఎవరైతే డబ్బుకోసం దానిచుట్టూనే తిరుగుతూ ఉంటే సంసార బంధాలనూ వదిలి వేదవిద్యనూ వాటియందు తెలిపిన పరబ్రహ్మ తత్వమునూ అత్యంత వైరాగ్యంతో ఎవరు తెలుసుకుంటారో వారు విప్రులుగానూ, సర్వసంగపరిత్యాగులుగానూ గుర్తించబడతారు. విప్రులనగా కులం బ్రాహ్మణులు. వారిలోనూ సర్వసంగ పరిత్యాగులు శ్రేష్ఠులు. విప్రులు పత్నీ పుత్రాదులతో ఉంటూనే వైరాగ్యంగా ఉంటూ వేదతపస్సు చేసుకుంటూ ఉంటారు. రెండవవారు అన్నిబంధాలనూ తెంచుకుని బంధువులకూ, గ్రామాలకూ దూరంగా అడవులలో ఆశ్రమాలను ఏర్పరచుకుని అతి సాధారణమైన జీవితాన్ని ఆధ్యాత్మికతలతో అతి నియమాలతో జీవితాన్ని సాగిస్తారు.

## విరాగుల చిహ్నములు

సంసారంపై వైరాగ్యాన్ని పొంది శుద్ధచిత్తులైన యతులు, యోగులూ సమాజంలోని మిగిలిన వారికి భిన్నంగా ఉంటారు. వస్త్రధారణలోగానీ వేషభాషల విషయంలోగానీ అని శాట్యాయనీయోపనిషత్తు వారికి మాత్రమేగల చిహ్నలను ఉటంకించింది. అటువంటి మహానుభావులు మూడు వెదురుకర్రలను ఒకటిగా కట్టిన త్రిదండమును ధరిస్తారు. సత్త్వరజస్తమోగుణాలకూ ప్రకృతీ, ఆత్మ పరమాత్మల తత్త్వమును ఎరిగిన వారుగా చేతిలో ఉన్న త్రిదండాన్ని చూసి తెలుసుకోవచ్చు. ఉపవీతాన్ని అనగా జంధ్యము మరియు కౌపీనము అనగా గోచీ వాటినే బట్టలుగా కలిగి ఉంటారు. అట్లే భిక్షాపాత్రను, కమండలాన్నీ, ఉంగరం వేలికి దర్భతో చేసిన పవిత్రాన్నీ ధరించి ఉంటారు వారు. చివరి యాత్రలో కూడా అవి వారి దేహంతో పాటే ఖననం చేయబడతాయి. త్రిదండం అనేది వైష్ణవబ్రాహ్మణులైన వారైతే సన్యాసాశ్రమాన్ని స్వీకరిస్తారో వారికి ముఖ్యమైన చిహ్నంగా చెప్పబడినది.

## వైష్ణవ సన్యాసులలో రకాలు

వైష్ణవాన్ని లక్ష్యంగా కలిగిన సన్యాసులు నాలుగు రకాలుగా తెలుస్తున్నారు ఈ శాట్యాయనీయోపనిషత్తులో. వారు 1. సౌమ్మకుటీచకులు 2. బహూదకులు 3. హంస 4. పరమహంస పరివ్రాజకులు అని నాలుగు విధాలుగా ఉన్నారు. "పరితః వ్రజంతీతి పరివ్రాజకాః" అని పరివ్రాజక శబ్దానికి గల వ్యుత్పత్తి. దీనర్థం ఇల్లూ వాకిలి, బంధువులూ, స్నేహితులూ మొదలైన మిగిలిన సంసారుల లక్ష్యాలు ఏవీ లేక ఆధ్యాత్మిక సభలూ, యజ్ఞాలూ, వాదాలు ముగించుకుని ఉన్నచోటునుండి వేరొక గ్రామానికి వెళ్లి అక్కడ ధర్మప్రచారం చేస్తూ ఉంటారు. ఒకేచోట సుఖంగా ఉండిపోక అంతటా తిరుగుతూ ఉండే వారని అర్థం. వీరు శిఖను, యజ్ఞోపవీతాన్ని ధరించి శుద్ధమనస్కులై ఆత్మజ్ఞానాన్ని కలిగి తమలో బ్రహ్మన్ని భావిస్తూ విష్ణువునే పరమలక్ష్యంగా తపిస్తుంటారు. వృక్షమూలాలలో గడుపుతారు. వీరు నిరంతరం స్వాధ్యాయ యజ్ఞం

చేస్తూంటారని శాట్యాయనం చెబుతోంది. "నానోపనిషదభ్యాస స్వాధ్యాయో యజ్ఞ ఈరితః" అంటుంది. సమస్తములైన ఉపనిషత్తుల అధ్యయనము, వేదాభ్యాసము స్వాధ్యాయయజ్ఞములు అనబడతాయి. అహంకార మమకారాలు, పొగడ్తలు, తెగడ్తలు ఏమి లేకుండా ఒక మానులా నిశ్చలంగా ఉంటారు. "నిందాస్తుతీ వర్జయిత్వా వృక్ష ఇవ తిష్ఠానతే" అంటుంది ఉపనిషత్తు.

**ఉపసంహారం**

బంగారం మెరియాలంటే ఎన్నో సమ్మెట పోట్లు తగలాల్సిందే. అట్లే వజ్రం ధగధగలాడాలంటే దాన్ని ఆవరించియున్న మురికిని శుద్ధిచేసే ప్రక్రియలో దానికి అందమైన రూపు తెచ్చే క్రమంలో దానికి దెబ్బలూ కోతలూ తప్పవు. అలాగే మనిషికూడా అతి దుర్లభమైన తన జన్మను సార్థకం చేసుకోవాలంటే బంగారం, వజ్రం లాగానే ముందు దెబ్బలు తినాలి. ఆ దెబ్బలే కఠినమైన సాధనలో భాగంగా దేనికి లొంగకుండా మనసునూ శరీరాన్ని వశం చేసుకోవడం. సాధన తరువాత మేలిమి నగలాగ శరీరం, మనసూ కావలసిన రీతిలో మలచబడి, జన్మకు సార్థకతను చేకూర్చే పరతత్వజ్ఞానం ద్వారా మోక్షప్రాప్తిమార్గాన్ని సుగమం చేసుకునేలా చేస్తాయి. అలా చెయ్యడము సన్యాసయోగం ద్వారా మాత్రమే సాధ్యపడే విషయం. కనుక అటువంటి సన్యాసయోగంలోని విషయాలను ఈ శుక్లయజుర్వేదీయ శాట్యాయనీయోపనిషత్తు తెలుపుతుంది. అంటే మానవుడు ఉత్తముడుగా జీవితాన్ని పరిపుష్టం చేసుకోవాలంటే ఈ శాట్యాయనీయ ఉపనిషత్తు అధ్యయనం చేయవలసినదే అని తెలుస్తుంది.

స్వస్తి

# శాట్యాయనీయోపనిషత్

శ్లో. శాట్యాయనీబ్రహ్మవిద్యాఖండాకారసుఖాకృతి ।
యతివృందహృదాగారం రామచంద్రపదం భజే ॥

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ శాట్యాయనీయోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః ।
బంధాయ విషయాసక్తం ముక్త్యై నిర్విషయం స్మృతమ్ ॥ ॥ 1 ॥

సమాసక్తం సదా చిత్తం జంతోర్విషయగోచరే ।
యద్యేవం బ్రహ్మణి స్యాత్తత్కో న ముచ్యేత బంధనాత్ ॥ ॥ 2 ॥

విత్తమేవ హి సంసారస్తత్ప్రయత్నేన శోధయేత్ ।
యచ్చిత్తస్తన్మయో భవతి గుహ్యమేతత్సనాతనమ్ ॥ ॥ 3 ॥

నావేదవిన్మనుతే తం బృహంతం నాబ్రహ్మవిత్పరమం ప్రైతి ధామ ।
విష్ణుక్రాంతం వాసుదేవం విజానన్విప్రో విప్రత్వం గచ్ఛతే తత్త్వదర్శీ ॥ ॥ 4 ॥

అథాహ యత్పరమం బ్రహ్మ సనాతనం యే శ్రోత్రియా అకామహతా అధీయుః ।
శాంతో దాంత ఉపరతిస్తితిక్షుహుర్యోఽనూచానో హ్యభిజజ్ఞౌ సమానః ॥ ॥ 5 ॥

త్యక్తేషణో హ్యనృణస్తం విదిత్వా మౌనీ వసేదాశ్రమే యత్ర కుత్ర ।
అథాశ్రమం చరమం సంప్రవిశ్య యథోపపత్తిం పంచమాత్రాం దధానః ॥ ॥ 6 ॥

త్రిదండముపవీతం చ వాసః కౌపీనవేష్టనమ్ ।
శిక్యం పవిత్రమిత్యేతద్బి భృయాద్యావదాయుషమ్ ॥ ॥ 7 ॥

పంచైతాస్తు యతేర్మాత్రాస్తా మాత్రా బ్రహ్మణే శ్రుతాః ।
న త్యజేద్యావదుత్క్రాంతిరంతేఽపి నిఖనేత్సహ ॥ ॥ 8 ॥

విష్ణులింగం ద్విధా ప్రోక్తం వ్యక్తమవ్యక్తమేవ చ ।
తయోరేకమపి త్యక్త్వా పతత్యేవ న సంశయః ॥ ॥ 9 ॥

త్రిదండం వైష్ణవం లింగం విప్రాణాం ముక్తిసాధనమ్ ।
నిర్వాణం సర్వధర్మాణామితి వేదానుశాసనమ్ ॥ ॥ 10 ॥

అథ ఖలు సౌమ్య కుటీచకో బహూదకో హంసః పరమహంస
ఇత్యేతే పరివ్రాజకాశ్చతుర్విధా భవంతి । సర్వ ఏతే విష్ణులింగినః
శిఖినోపవీతినః శుద్ధచిత్తా ఆత్మానమాత్మనా బ్రహ్మ భావయంతః
శుద్ధచిద్రూపోపాసనరతా జపయమవంతో నియమవంతః సుశీలినః
పుణ్యశ్లోకా భవంతి । తదేతదృచాభ్యుక్తమ్ । కుటీచకో బహూదకశ్చాపి
హంసః పరమహంస ఇవ వృత్త్యా చ భిన్నాః । సర్వ ఏతే విష్ణులింగం
దధానా వృత్త్యా వ్యక్తం బహిరంతశ్చ నిత్యమ్ । పంచయజ్ఞా వేదశిరఃప్రవిష్టాః
క్రియావంతోఽమీ సంగతా బ్రహ్మవిద్యామ్ ।

త్యక్త్వా వృక్షం వృక్షమూలం శ్రితాసః సంన్యస్తపుష్పా రసమేవాశ్నువానాః ।
విష్ణుక్రీడా విష్ణురతయో విముక్తా విష్ణ్వాత్మకా విష్ణుమేవాపియంతి ॥ ॥ 11 ॥

త్రిసంధ్యం శక్తితః స్నానం తర్పణం మార్జనం తథా ।
ఉపస్థానం పంచయజ్ఞాన్కుర్యాదామరణాంతికమ్ ॥ ॥ 12 ॥

దశభిః ప్రణవైః సప్తవ్యాహృతిభిశ్చతుష్పదా ।
గాయత్రీజపయజ్ఞశ్చ త్రిసంధ్యం శిరసా సహ ॥ ॥ 13 ॥

యోగయజ్ఞః సదైకాగ్రభక్త్యా సేవా హరేర్గురోః ।
అహింసా తు తపోయజ్ఞో వాఙ్మనఃకాయకర్మభిః ॥ ॥ 14 ॥

నానోపనిషదభ్యాస స్స్వాధ్యాయో యజ్ఞ ఈరితః ।
ఓమ్ ఇత్యాత్మానమవ్యగ్రో బ్రహ్మణ్యగ్నౌ జుహోతి యత్ ॥ ॥ 15 ॥

జ్ఞానయజ్ఞ స్స విజ్ఞేయ స్సర్వయజ్ఞోత్తమోత్తమః ।
జ్ఞానదండా జ్ఞానశిఖా జ్ఞానయజ్ఞోపవీతినః ॥ ॥ 16 ॥

శిఖా జ్ఞానమయీ యస్య ఉపవీతం చ తన్మయమ్ ।
బ్రాహ్మణ్యం సకలం తస్య ఇతి వేదానుశాసనమ్ ॥ ॥ 17 ॥

అథ ఖలు సౌమ్యైత పరివ్రాజకా యథా ప్రాదుర్భవంతి తథా భవంతి ।
కామక్రోధలోభమోహదంభదర్పాసూయామమత్వాహంకారాదీంస్తితీర్య
మానావమానౌ నిందాస్తుతీ చ వర్జయిత్వా వృక్ష ఇవ తిష్ఠాసేత్ ।
ఛిద్యమానో న బ్రూయాత్ । తదైవం విద్వాంస ఇహైవామృతా భవంతి ।
తదేతదృచాభ్యుక్తమ్ । బంధుపుత్రమనుమోదయిత్వానవేక్ష్యమాణో
ద్వంద్వసహః ప్రశాంతః ।

ప్రాచీముదీచీం వా నిర్వర్తయంశ్చరేత పాత్రీ దండీ యుగమాత్రావలోకీ ।
శిఖీ ముండీ చోపవీతీ కుటుంబీ యాత్రామాత్రం ప్రతిగృహ్ణన్మనుష్యాత్ ॥ ॥ 18 ॥

అయాచితం యాచితం వోత భైక్షం
మృద్దార్వలాబూఫలపర్ణపాత్రం ।

క్షీణం క్షౌమం తృణం కంథాజినే చ పర్ణ
మాచ్ఛాదనం స్యాదహతం వా విముక్తః ॥ ॥ 19 ॥

ఋతుసంధౌ ముండయేన్ముండమాత్రం
నాధో నాక్షం జాతు శిఖాం న వాపయేత్ ।

చతురో మాసాంధ్రువశీలతః స్యాత్స యావత్సుప్తోఽన్తరాత్మా పురుషో విశ్వరూపః ।
అన్యానథాష్టౌ పునరుత్థితేఽస్మిన్స్వకర్మలిప్సుర్విహరేద్వా వసేద్వా ॥ ॥ 20 ॥

దేవాగ్న్యగారే తరుమూలే గుహాయాం వసేదసంగోఽలక్షితశీలవృత్తః ।
అనింధనో జ్యోతిరివోపశాంతో న చోద్విజేదుద్విజేద్యత్ర కుత్ర ॥ ॥ 21 ॥

ఆత్మానం చేద్విజానీయాదయమస్మీతి పూరుషః ।
కిమిచ్ఛన్కస్య కామాయ శరీరమనుసంజ్వరేత్ ॥ ॥ 22 ॥

తమేవ ధీరో విజ్ఞాయ ప్రజ్ఞాం కుర్వీత బ్రాహ్మణః ।
నానుధ్యాయాద్బహూంఛబ్దాన్వాచో విగ్లాపనం హి తత్ ॥ ॥ 23 ॥

బాల్యేనైవ హి తిష్ఠాసేన్నిర్విద్య బ్రహ్మవేదనమ్ ।
బ్రహ్మవిద్యా చ బాల్యం చ నిర్విద్య మునిరాత్మవాన్ ॥ ॥ 24 ॥

యదా సర్వే ప్రముచ్యంతే కామా యేఽస్య హృది శ్రితాః ।
అథ మర్త్యోఽమృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే ॥ ॥ 25 ॥

అథ ఖలు సౌమ్యేదం పరివ్రాజ్యం నైష్ఠికమాత్మధర్మం యో విజహాతి
స వీరహా భవతి । స బ్రహ్మహా భవతి । స భ్రూణహా భవతి ।
స మహాపాతకీ భవతి । య ఇమాం వైష్ణవీం నిష్ఠాం పరిత్యజతి ।
స స్తేనో భవతి । స గురుతల్పగో భవతి । స మిత్రధ్రుగ్భవతి ।
స కృతఘ్నో భవతి । స సర్వస్మాల్లోకాత్ప్రచ్యుతో భవతి । తదేతదృచాభ్యుక్తమ్ ।

స్తేన స్సురాపో గురుతల్పగామీ మిత్రధ్రుగేతే నిష్కృతేర్యాంతి శుద్ధిమ్ ।
వ్యక్తమవ్యక్తం వా విధృతం విష్ణులింగం త్యజన్న శుద్ధ్యేదఖిలైరాత్మభాసా ॥ ॥ 26 ॥

త్యక్త్వా విష్ణోర్లింగమంతర్బహిర్వా యః స్వాశ్రమం సేవతేఽనాశ్రమం వా ।
ప్రత్యపత్తిం భజతే వాతిమూఢో నైషాం గతిః కల్పకోట్యాపి దృష్టా ॥ ॥ 27 ॥

త్యక్త్వా సర్వాశ్రమాంధీరో వసేన్మోక్షాశ్రమే చిరమ్ ।
మోక్షాశ్రమాత్పరిభ్రష్టో న గతిస్తస్య విద్యతే ॥ ॥ 28 ॥

పారివ్రాజ్యం గృహీత్వా తు యః స్వధర్మే న తిష్ఠతి ।
తమారూఢచ్యుతం విద్యాదితి వేదానుశాసనమ్ ॥ ॥ 29 ॥

అథ ఖలు సౌమ్యేమం సనాతనమాత్మధర్మం వైష్ణవీం
నిష్ఠాం లబ్ధ్వా యస్తామదూషయన్వర్తతే స వశీ భవతి ।
స పుణ్యశ్లోకో భవతి । స లోకజ్ఞో భవతి । స వేదాంతజ్ఞో భవతి ।
స బ్రహ్మజ్ఞో భవతి । స సర్వజ్ఞో భవతి । స స్వరాడ్భవతి ।
స పరం బ్రహ్మ భగవంతమాప్నోతి । స పితౄన్సంబంధినో
బాంధవాన్సుహృదో మిత్రాణి చ భవాదుత్తారయతి । తదేతదృచాభ్యుక్తమ్ ।

శతం కులానాం ప్రథమం బభూవ తథా పరాణాం త్రిశతం సమగ్రమ్ ।
ఏతే భవంతి సుకృతస్య లోకే యేషం కులే సంన్యసతీహ విద్వాన్ ॥ ॥ 30 ॥

త్రింశత్పరాంస్త్రింశదపరాంస్త్రింశచ్చ పరతః పరాన్ ।
ఉత్తారయతి ధర్మిష్ఠః పరివ్రాడితి వై శ్రుతిః ॥ ॥ 31 ॥

సంయస్తమితి యో బ్రూయాత్కంఠస్థప్రాణవానపి ।
తారితాః పితరస్తేన ఇతి వేదానుశాసనమ్ ॥ ॥ 32 ॥

అథ ఖలు సౌమ్యేమం సనాతనమాత్మధర్మం వైష్ణవీం
నిష్ఠాం నాసమాప్య ప్రబ్రూయాత్ । నానూచానాయ
నానాత్మవిదే నావీతరాగాయ నావిశుద్ధాయ నానుపసన్నాయ
నాప్రయతమానసాయేతి హ స్మాహుః । తదేతదృచాభ్యుక్తమ్ ।

విద్యా హ వై బ్రాహ్మణమాజగామ గోపాయ మాం శేవధిష్టేఽహమస్మి ।
అసూయకాయానృజవే శఠాయ మా మా బ్రూయా వీర్యవతీ తథా స్యామ్ ॥ ॥ 33 ॥

యమేవ విద్యాశ్రుతమప్రమత్తం మేధావినం బ్రహ్మచర్యోపపన్నమ్ ।
అస్మా ఇమాముపసన్నాయ సమ్యక్ పరీక్ష్య దద్యాద్వైష్ణవీమాత్మనిష్ఠామ్ ॥ ॥ 34 ॥

అధ్యాపితా యే గురుం నాద్రియంతే విప్రా వాచా మనసా కర్మణా వా ।
యథైవ తేన న గురుర్భోజనీయస్తథైవ చైనం న భునక్తి శ్రుతం తత్ ॥ ॥ 35 ॥

గురురేవ పరో ధర్మో గురురేవ పరా గతిః ।
ఏకాక్షరప్రదాతారం యో గురుం నాభినందతి ।
తస్య శ్రుతం తథా జ్ఞానం స్రవత్యామఘటాంబువత్ ॥ ॥ 36 ॥

యస్య దేవే పరా భక్తిర్యథా దేవే తథా గురౌ ।
స బ్రహ్మవిత్పరం ప్రేయాదితి వేదానుశాసనమ్ ॥ ॥ 37 ॥

**ఇత్యుపనిషత్తు**

ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి శాట్యాయనీయోపనిషత్సమాప్తః**